మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 246
పేజీలు : 3

సోమవారం
06.04.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## 5కిలోల సిలిండర్లకు ఫుల్ డిమాండ్

- 2వారాల్లో 6.6 లక్షలు సేల్



**టీ మీడియా ,ఏప్రిల్ 5, హైదరాబాద్ బ్యూరో :** పశ్చిమాసియాలో రగులుతున్న వేడి వల్ల వంటిళ్లలో మంటలు చెలరేగుతున్నాయి. హర్మూజ్? జలసంధి మూసివేయడంతో ఎల్?పీజీ గ్యాస్? సరఫరాకు అంతర్జాతీయంగా తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో ప్రజలు సిలిండర్ కోసం ఏజెన్సీల వద్ద భారులు తీరుతున్నారు. అయితే, ఎల్?పీజీ సమస్య తలెత్తినప్పటి నుంచి 14.2 కేజీ సిలిడంర్? కంటే 5 కిలోల సిలిండర్?కు ఆదరణ పెరిగిందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. మార్చి 23 నుంచి ఇప్పటివరకు దాదాపు 6.6 లక్షల సిలిండర్లు అమ్ముడైనట్లు గణాంకాలు వెల్లడించాయి. అయితే, చెల్లుబాటయ్యే గుర్తింపు పత్రాలు చూపించడం ద్వారా సమీపంలోని ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల నుంచి వీటిని తీసుకోవచ్చని పేర్కొంది. మరోవైపు, గ్యాస్? సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో కొన్నిచోట్ల అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ పెరిగింది. దీంతో అధికారులు రంగంలోకి దిగి, అలాంటి వారిపై ఉక్కుపాదం మోపుతున్నారని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. మార్చి నుంచి 50 వేలకు పైగా దాచి ఉంచిన సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది.

### జలసంధిని తెరవడంపై...

# ఒమన్, ఇరాన్ చర్చలు

## మరోసారి టెహ్రాన్‌కు ట్రంప్ వార్నింగ్



**టీ మీడియా ,ఏప్రిల్ 5, ఢిల్లీ బ్యూరో :** పశ్చిమాసియాలో యుద్ధం తీవ్రమవుతున్న వేళ కీలక పరిణామం జరిగింది. అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని తెరవడంపై ఒమన్, ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ చర్చలు ప్రారంభించాయి. ఈ మేరకు ఒమన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. మరోవైపు హర్మూజ్ జలసంధిని ఎల్లుండి (మంగళవారం)లోగా తెరవకపోతే, ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, వంతెనలపై దాడులు జరుపుతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

### ఒమన్ ప్రకటనలో ఏముందంటే?


"ఏప్రిల్ 4 (శనివారం)న ఒమన్, ఇరాన్‌ల ఉప విదేశాంగ మంత్రుల స్థాయిలో ఒక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఇరు దేశాల నుంచి నిపుణులు హాజరయ్యారు. పశ్చిమాసియాలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో హర్మూజ్ జలసంధి గుండా రవాణా సజావుగా సాగేలా చూసేందుకు గల సాధ్యమైన మార్గాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ భేటీలో ఇరు దేశాల నిపుణులు పశ్చిమాసియా ప్రాంతంలో స్థిరత్వాన్ని, నిరంతరాయ సముద్ర రవాణాను కొనసాగించే లక్ష్యంతో పలు ప్రతిపాదనలను సమర్పించారు. " అని ఒమన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

### ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్

మరోవైపు, హర్మూజ్ జలసంధిని తెరవడంపై ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అల్టిమేటం జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని ఎల్లుండి (మంగళవారం)లోగా తెరవకపోతే, ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, వంతెనలపై దాడులు జరుపుతామని హెచ్చరించారు. హర్మూజ్‌ను తెరవకపోతే ఇరాన్ నాయకులు నరకంలో బతుకుతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ పోస్ట్ పెట్టారు. కాగా, రెండు వారాల క్రితం కూడా ట్రంప్ ఇరాన్‌కు ఇలాంటి వార్నింగే ఇచ్చారు. కానీ ఇరాన్‌తో చర్చలలో సానుకూల సంకేతాలు ఉన్నాయని పేర్కొంటూ, హర్మూజ్‌ను తిరిగి తెరవడానికి గడువును రెండుసార్లు పొడిగించారు.

### హర్మూజ్‌లో కొత్త నావిగేషన్ విధానం

అంతకుముందు ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ గరీబాబాది ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హర్మూజ్ జలసంధిలో కొత్త నావిగేషన్ విధానాన్ని ఏర్పాటు చేసే లక్ష్యంతో ఇస్లామిక్ రిపబ్లిక్ ఒక ముసాయిదా ప్రోటోకాల్‌ను సిద్ధం చేసే పని తుది దశలో ఉందని వెల్లడించారు. ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక కోసం ఒమన్‌తో చర్చలు ప్రారంభించాలని యోచిస్తున్నట్లు తెలిపారు.




### కూల్చివేతపై ఇరాన్ స్పీకర్ స్పందన

మరోవైపు, పశ్చిమాసియా యుద్ధంపై ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఎం.బి. ఘాలిబాఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఇరాన్ కూల్చేసిన మూడు అమెరికా విమానాల ఫొటోలను ఆయన సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ పద్ధతిలో మరో మూడు విజయాలు ఇరాన్ సాధిస్తే అమెరికా సర్వనాశనం అవుతుందని అన్నారు. కాగా, రెండు అమెరికా బ్లాక్ హాక్ హెలికాప్టర్లు, ఒక సీ-130 సైనిక రవాణా విమానాన్ని కూల్చివేసినట్లు ఇరాన్ సైన్యం ఆదివారం ప్రకటించింది. ఈ క్రమంలో ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఎం.బి. ఘాలిబాఫ్ స్పందించారు.

### అమెరికా పైలట్‌ను కాపాడాం : ట్రంప్ ప్రకటన

అంతకుముందు ఇదే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ కూల్చేసిన యుద్ధ విమాన పైలట్‌ను కాపాడామని వెల్లడించారు. అందుకోసం ఆదివారం తెల్లవారుజామున (ఏప్రిల్ 5న) అమెరికా సైన్యం అత్యంత సాహసోపేతమైన, అద్భుతమైన సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్‌ను నిర్వహించిందని స్పష్టం చేశారు. అమెరికాకు చెందిన ఒక్క సైనిక యోధుడినీ యుద్ధ భూమిలోనే వదిలేసి వచ్చేది లేదని పేర్కొన్నారు. రెస్క్యూ ఆపరేషన్‌ను తమ ఆర్మీ చాలా చాకచక్యంగా ప్లాన్ చేసి, పైలట్‌ను కాపాడిందని ప్రశంసించారు. ఈ మేరకు ఆదివారం ట్రూత్ సోషల్‌లో యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక పోస్ట్ చేశారు.

### హైకోర్టు నిర్మాణ పనులకు

# శంకుస్థాపన

- పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్, సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్

**టీ మీడియా, ఏప్రిల్ 5 ,రాజేంద్రనగర్**

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ వద్ద కొత్తగా నిర్మిస్తున్న హైకోర్టు రెండో జోన్ భవన నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శంకుస్థాపన





చేసే ప్రదేశానికి చేరుకున్న జస్టిస్ సూర్యకాంత్‌కు రేవంత్ రెడ్డి సహా న్యాయమూర్తులు, అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు సీజేఐ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం భవన నిర్మాణానికి సంబంధించిన నమూనాలను పరిశీలించారు. నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వేద పండితుల సమక్షంలో జరిపిన శంకుస్థాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీజేఐ మాట్లాడారు. దాదాపు 23 ఏళ్ల సుదీర్ఘ కాలంగా న్యాయ వ్యవస్థలో పనిచేస్తున్నానని పేర్కొన్నారు. ఇప్పటికే హైకోర్టు జోన్-1 భవన కాంప్లెక్స్ నిర్మాణంలో ఉందని, ప్రస్తుతం హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని గుర్తు చేశారు. కోర్టులో జరుగుతున్న ప్రొసీడింగ్స్ అనేవి ప్రజలకు విజిబుల్ జ్యుడీషియరీ అని, కోర్టు గది వెనక మరో ప్రపంచం ఉంటుందని తెలిపారు. కోర్టు కార్యకలాపాలు కొనసాగుతూనే ఉంటాయని, జడ్జిల నివాస సముదాయాల్లో కార్యకలాపాలు నడుస్తూనే ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు నిర్మాణ పనులు చేపడుతున్న ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. డైనమిక్ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పాలన కొనసాగుతోందని కితాబిచ్చారు. జ్యుడీషియరీ వ్యవస్థ నిర్మాణంలో సానుకూల దృక్పథంతో సాగుతున్నారు. ప్రతి రాష్ట్రానికి హైకోర్టు ఏర్పాటు అనేది రాజ్యాంగ బాధ్యత. కోర్టు ఏర్పాటు న్యాయ అవసరమే కాదు, నిబద్ధతతో ఏర్పాటు చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జోన్ -1 నిర్మాణం బాగా జరుగుతోంది. జ్యుడీషియరీ, రాష్ట్ర ప్రభుత్వం సమాంతరంగా ముందుకు వెళ్లాల్సి ఉంది. వందేళ్ల అవసరాలకు తగిన విధంగా మౌలిక సౌకర్యాల కల్పన తప్పనిసరి. – సీజేఐ జస్టిస్ సూర్యకాంత్

### ఈ ప్రాజెక్టు ఓ గొప్ప అవకాశం

హైకోర్టు భవన నిర్మాణ పనుల శంకుస్థాపనలో పాల్గొనడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ నాయకుల జీవితాల్లో ఇలాంటి సందర్భం అరుదుగా వస్తుందన్నారు. ప్రార్థనా మందిరాల నిర్మాణంలో పాల్గొనడం అరుదుగా వస్తుందని, హైకోర్టు కాంప్లెక్స్ అనేది అన్ని వర్గాల ప్రజలకు ఆలయం వంటిదని వ్యాఖ్యానించారు. లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జ్యుడీషియరీ వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేస్తాయన్న సీఎం, సామాన్య ప్రజలు న్యాయం కోసం చివరగా కోర్టు తలుపు తడతారన్నారు. హైకోర్టు కాంప్లెక్స్ ప్రాజెక్టు చేపట్టడం తనకు, తమ ప్రభుత్వానికి గొప్ప అవకాశంగా భావిస్తున్నానని స్పష్టం చేశారు.

### రూ. 650 కోట్లకుపైగా...

# విలువైన నగదు,

## మాదకద్రవ్యాలు, మద్యం సీజ్

**టీ మీడియా ,ఏప్రిల్ 5, ఢిల్లీ బ్యూరో :** త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో రూ.650 కోట్లకుపైగా విలువైన నగదు, మాదకద్రవ్యాలు, మద్యం పట్టుబడినట్లు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తెలిపింది. ఇందులో రూ.230 కోట్లు విలువైన డ్రగ్స్, రూ.231.01 కోట్లు విలువైన కానుకలు ఉన్నాయని చెప్పింది. రూ.79.3 కోట్లు విలువైన 29.63 లక్షల లీటర్ల మద్యం, రూ.53.2 కోట్ల నగదు, రూ.58 కోట్లు విలువైన బంగారం, వెండి ఆభరణాలను సీజ్ చేశామని పేర్కొంది. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వీటన్నింటిని తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఆదివారం ఈసీ వెల్లడించింది.

### ఏ రాష్ట్రంలో ఎంత?

బంగాల్‌లో రూ.319 కోట్లు, తమిళనాడులో రూ.170 కోట్లు, అసోంలో రూ.97 కోట్లు, కేరళలో రూ.58 కోట్లు, పుదుచ్చేరిలో రూ.7 కోట్లు విలువైన నగదు, మద్యం, కానుకలు, మాదక ద్రవ్యాలు, బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈసీ చెప్పింది. కోల్‌కతాలోని టోలీగంజ్ ఏరియాలో ఒక ఎస్‌యూవీ వాహనం నుంచి రూ.38 లక్షల నగదును సీజ్ చేశారు. ఒక ప్లైవుడ్ దుకాణం సమీపంలో నిలిపి ఉంచిన వాహనంలో ఈ నగదు లభ్యమైంది. దీన్ని ఆదాయపు పన్ను శాఖ అధికారులకు అప్పగించారు. ఆ డబ్బు కోల్‌కతాలోని అలీపుర్ ఏరియాకు చెందిన ఒక వ్యాపారవేత్తది అని గుర్తించారు. అసోంలో రూ.4 కోట్ల నగదు, రూ.20 కోట్ల మద్యం, రూ.56 కోట్ల డ్రగ్స్, రూ.4 కోట్ల బంగారం, వెండి ఆభరణాలు, రూ.13 కోట్ల ఇతర వస్తువులను సీజ్ చేశారు.



### 5,173కుపైగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లు

అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఈ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించేందుకు 5,173కుపైగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఈసీ మోహరించింది. సున్నితమైన ప్రదేశాల్లో వాహనాల తనిఖీ, అనుమానాస్పద కార్యకలాపాల పర్యవేక్షణ కోసం 5,200 మందితో నిఘా టీమ్‌లను ఏర్పాటు చేసింది. కేరళ, అసోం, పుదుచ్చేరిలలో ఈనెల 9న, తమిళనాడులో ఈనెల 23న ఓటింగ్ జరగనుంది. బంగాల్‌లో ఈనెల 23, 29 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు జరిగి ఫలితాలు మే 4న వెలువడనున్నాయి.

### రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కఠిన ఆదేశాలు

నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా చూసేందుకు ఎన్నికల సంఘం విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. ఎన్నికలు జరగనున్న 5 రాష్ట్రాలు, వాటి 12 సరిహద్దు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్య కార్యదర్శులు, ముఖ్య ఎన్నికల అధికారులు (సీఈఓలు), పోలీస్ డైరెక్టర్ జనరల్స్ (డీజీపీలు), ఇతర ఉన్నతాధికారులతో ఈసీ పలు సమీక్షా సమావేశాలు నిర్వహించింది. ఎన్నికలు హింసారహితంగా, బెదిరింపులు లేకుండా, ప్రలోభాలు లేకుండా జరిగేలా చూడాలని అమలు సంస్థలకు ఈ సమావేశాలలో స్పష్టమైన సూచనలను జారీ చేసింది.

### సమాచారం ఇవ్వొచ్చు




ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించడంలో పౌరులు, రాజకీయ పార్టీలు తమకు సహకారాన్ని అందించాలని ఈసీ పిలుపునిచ్చింది. పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేసేందుకు జుజ×అవ్ పోర్టల్‌లోని ఛ-ఎ×+×ూ మాడ్యూల్ ద్వారా ఎన్నికల క్రమశిక్షణా నియమావళి ఉల్లంఘనలపై సమాచారాన్ని అందించాలని కోరింది. దర్యాప్తులు, తనిఖీల సమయంలో సాధారణ పౌరులు అనవసరమైన అసౌకర్యానికి, వేధింపులకు గురికాకుండా చూడాలని సంబంధిత దర్యాప్తు ఏజెన్సీలకు ఎన్నికల సంఘం సూచించింది. ఈ దిశగా ప్రజల నుంచి అందే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో ఫిర్యాదుల పరిష్కార కమిటీలను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేసింది.

# 11న విస్తృత సమావేశం

- ఏప్రిల్ చివర్లో మహాసభలు
- తెలుగు డిజిటల్ మీడియా ఫెడరేషన్ నిర్ణయం



**టి మీడియా,ఏప్రిల్ 5,ఖమ్మం:**
ఖమ్మం నగరాన్ని వేదికగా చేసుకుని తెలుగు జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యక్రమాలు ప్రారంభించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఈ నెల 11న ఖమ్మంలో డిజిటల్ మీడియా జర్నలిస్టుల విస్తృత సమావేశం నిర్వహించాలని ఆదివారం ఖమ్మం టీ మీడియా కార్యాలయంలో జరిగిన టీడీఎంఎఫ్ (TDMF) కన్వీనింగ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. నెలాఖరులో ఫెడరేషన్ మహాసభలు నిర్వహించాలని, అంతకుముందే ఇప్పటికే రూపొందించిన ఫెడరేషన్ బైలాస్‌ను మీడియా ప్రతినిధులతో పాటు అన్ని వర్గాల వారికి పంపించి, విస్తృత చర్చ జరిపి వచ్చిన సూచనలపై మహాసభలో ఆమోదం తీసుకోవాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఐటీ ఎథిక్స్ కోడ్-2021 సవరణల ముసాయిదాపై అభిప్రాయ సేకరణ చేయాలని సమావేశం నిర్ణయించింది. ఆ బాధ్యత నిర్వహించాల్సిన మీడియా అకాడమీ స్పందించకపోవడం బాధాకరమని సమావేశం అభిప్రాయపడింది. ఈ సమావేశానికి శ్రీను టీవీ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. శనగపాటి మురళి కృష్ణ, జీ వెంకన్న, అంజయ్య, రమణ కుమార్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంబానికి నోచుకోని పబ్లిక్ టాయిలెట్స్

- ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు..



**టీ మీడియా ,ఏప్రిల్ 5 ,కొణిజర్ల:**
ప్రజా అవసరాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యంతో మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ప్రజల సౌకర్యార్థం నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లు నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ప్రారంభం కాకపోవడంతో.. అట్టి లక్ష్యాన్ని మరుగున పడేసినట్లుంది. అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. ప్రజల డబ్బుతో నిర్మించిన, ప్రజా అవసరాల,సదుపాయాలు వినియోగానికి రాకపోవడంతో ఇక్కట్లు పడుతూ..ప్రభుత్వ పనితీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిర్మించిన ఈ టాయిలెట్లు ప్రారంభం కాకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కొణిజర్ల మండల కేంద్రానికి నిత్యం వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, ఈ కీలక సౌకర్యం మూసివేయబడిన స్థితిలోనే ఉండటం వల్ల మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సమయంలో వినియోగించుకునే సదుపాయం లేక ప్రజలు అవస్థలు పడుతున్న దుస్థితి నెలకొంది. నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ టాయిలెట్లను ప్రారంభించడంలో అధికారులు ఎలాంటి చొరవ తీసుకోకుండా మరుగున పడేసినట్లుంది. ప్రజల కోసం నిర్మించిన సదుపాయాలు ఇలా మూతపడిపోవడం దురదృష్టకరమని, ఇది ప్రజల డబ్బు వృథా చేసినట్లేనని స్థానికులు మండిపడుతున్నారు. సంబంధిత అధికారులు బాధ్యత వహించి వెంటనే టాయిలెట్లను ప్రారంభించి, నిర్వహణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే ప్రజా సంఘాలతో కలిసి ఆందోళనలు చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రజల ప్రాథమిక అవసరాలపైనా అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.






# జగ్జీవన్ రామ్ యువతకు ఆదర్శం

**టీ మీడియా,ఏప్రిల్ 5కూసుమంచి:**
దేశంలో అన్ని వర్గాల ప్రజల సమన్యాయం, హక్కుల సాధన , అభ్యున్నతి కోసం జీవితాంతం నిరంతర కృషిచేసిన భారతదేశ మాజీ ఉప ప్రధాని దివంగత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ యువతకు ఆదర్శ ప్రాయుడని వక్తలు పేర్కొన్నారు. జగ్జీవన్ జయంతి వేడుకలు ఆదివారం కూసుమంచి మండలం లోని పాలేరు, రాజుపేట తదితర గ్రామాల్లో ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ప్రజా ప్రతినిధులు, మహిళలు, ప్రజలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజుపేట గ్రామ సర్పంచ్ బానోతు మహేష్, పాలేరు గ్రామ ఉప సర్పంచ్ ఎలిసెట్టి ఉపేందర్ రావు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించి ప్రజల అభ్యున్నతి కోసం కృషిచేసి ప్రజా గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచారని కొనియాడారు. యుద్ధ చారిత్రక విజయం, హరిత విప్లవంతో దేశ ప్రజల ఆహార సంక్షోభాన్ని ఛేదించిన గొప్ప మహనీయుడని అన్నారు.

దేశ కార్మిక మంత్రిగా కనీస వేతనం చట్టం తో సంస్కరణలు చేపట్టి శ్రామిక ప్రజల జీవితాల్లో ఆశాజ్యోతి అయ్యారని వారు కీర్తించారు. సామాజిక సమానత్వం, సంఘ సంస్కర్తగా దేశ ప్రజలకు బాబు జగ్జీవన్ రామ్ ఎనలేనిని సేవలు చేశారని పేర్కొంటూ,, జీవితంలో ప్రతి ఒక్కరూ న్యాయం, విలువలు పాటించాలని ఎలిసెట్టి ఉపేందర్ రావు, బానోతు మహేష్ లు కోరారు. ఈ కార్యక్రమములో పాలేరు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఎడవెల్లి. స్వప్నఉపేందర్ రెడ్డి, శీలం .కల్పన రామకృష్ణ, ఎస్ కే రంజాన్, తోడేటి అచ్చయ్య, గ్రామ పెద్దలు దాసరి. బాలకృష్ణ, ఎడవెల్లి. ఉపేందర్ రెడ్డి, గ్రామ పంచాయితీ సిబ్బంది శీలం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదరికాన్ని గెలిచిన జానపద స్వరం:



**టి మీడియా,ఏప్రిల్ 5, ఎండపల్లి:**
ప్రతిభకు పేదరికం సంకెళ్లు వేయలేదని కొత్తపేట గ్రామానికి చెందిన యువకుడు పెద్ది శ్రీనివాస్ నిరూపించారు. తన అద్భుతమైన జానపద గీతాలతో సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తున్న శ్రీనివాస్‌ను గ్రామ ఉప సర్పంచ్ సింహారాజు లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో గ్రామంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం కార్యక్రమం లో ఉప సర్పంచ్ లక్ష్మీకాంత్ మాట్లాడుతూ,శ్రీనివాస్ తన పాటల్లో భావోద్వేగాలను పదాల రూపంలో అద్భుతంగా పలికించాడని కొనియాడారు. "శ్రీనివాస్ పాటలు గ్రామానికి గౌరవాన్ని తేవడమే కాకుండా, యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. కఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ. ఈ గౌరవం నాపై బాధ్యతను పెంచింది అని భవిష్యత్తులో మరిన్ని మంచి పాటల ద్వారా సమాజానికి మేలు చేసే సందేశాలను అందిస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒరిగేలా కుమార్, గంగాధరి రాజేశం, భూరగడ్డ వేణుగోపాల్, సిరిపురం శ్రీనివాస్,పెద్ది రమేష్,దాసరి సంతోష్, గుండేటి మధు,సంతోష్, బూట్ల రాజేందర్,కోడి ప్రవీణ్,నవీన్,గ్రామస్థులు పాల్గొన్నారు.

# పాలేరులో ఈస్టర్ పండుగ

**టీ మీడియా ,ఏప్రిల్ 5 ,కూసుమంచి:**
త్యాగం ,ప్రేమ, కరుణ నూతన ఆశలకు ప్రతీకగా నిలిచిన ఏసుప్రభు పునరుత్థానం ఈస్టర్ పండుగను క్రైస్తవ సోదరులు ఆదివారం పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాలు, గిరిజన తండాల్లోని చర్చిల్లో పిల్లలు ,పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అందరి జీవితాల్లో ఆనందం, సంతోషం నింపి, విజయాలు చేకూర్చాలని క్రైస్తవ సంఘస్తులు, విశ్వాసులు ఏసుప్రభుని ప్రార్థించారు. లోక కళ్యాణం కోసం త్యాగం చేసిన కరుణామయుడు ఏసుప్రభు విశ్వాసులకు, క్రైస్తవ సోదరులకు పాలేరు గ్రామ సర్పంచి బానోతు నాగేశ్వరరావు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈస్టర్ వేడుకల్లో క్రైస్తవ పెద్దలు, సంఘస్తులు, విశ్వాసులు. అజ్మీర ఏసు, దా మల్ల వెంకన్న, జనార్ధన్,ఫిలిప్పిన్,దానియేలు, స్టీఫెన్, రూతు, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# మదర్స్ ల్యాప్ 19వ వార్షికోత్సవం వేడుకలు

**టీ మీడియా, ఏప్రిల్ 5, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణ కేంద్రంలో మదర్స్ ల్యాప్ స్కూల్ ఆహ్వాన మేరకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మదర్స్ ల్యాప్ స్కూల్ 19 వ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్కూల్ విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ ఒకప్పటి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వనపర్తి పట్టణమే విద్య కు నిలయంగా ఉండేది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సహదేవుడు, బాబా, కౌన్సిలర్ బండారి విజయలక్ష్మి, ఎత్తం చరణ్ రాజ్, మణిగిల్ల బాల్ రాజు, సిరివాటి సురేష్, రాంజీ నాయక్, పెగట్టు రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# గుడిలో రెండవ రోజు సామూహిక హోమాలు



**టీ మీడియా ఏప్రిల్ 5, పెబ్బేరు:**
పట్టణంలోని మిట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో జరుగుతున్న ధ్వజస్థంభ నవగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు భక్తి పారవశ్యంతో కొనసాగుతున్నాయి మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు నిర్వహించిన సామూహిక హోమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య 80కు పైగా దంపతులు ఒకేసారి హోమంలో కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు హోమకుండాల నుంచి ఎగిసిన పవిత్ర అగ్నిజ్వాలలు ఘంటానాదాలు వేదఘోషల మధ్య ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది ఈ హోమాల్లో పాల్గొన్న భక్తులు కుటుంబ శ్రేయస్సు ఆయురారోగ్యాలు సకల సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు .కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు . ప్రతిష్ట మహోత్సవానికి కూడా పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి పట్టణ ప్రముఖులు హిందూ ధార్మిక నిర్వాహకులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

# టీడీపీ మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**టీ మీడియా, ఏప్రిల్ 5 ,పెబ్బేరు :**
తెలుగుదేశం పెబ్బేరు మండల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది టీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ రామన్ గౌడ్ జిల్లా నాయకుడు వాకిటి బాలరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికయిన కార్యవర్గం అధ్యక్షులు గా కటామోని రాఘవందర్ గౌడ్ ఉప అధ్యక్షులు గా ఖాయుమ్ కె ప్రధాన కార్యదర్శి గా ఏ రవీందర్ కార్య నిర్వహణ కార్యదర్శులు దామోదర్ హనీఫ్ కావాలి కురుమన్న కార్యదర్శులు గా పల్లెమోని భీసన్న వడ్డే రామకృష్ణ మురళి గౌడ్ కోశాధికారిగా కోమటి రాజు కార్యవర్గ సభ్యులు గా తిరుపతయ్య గౌడ్ శాంతయ్య శంకర్ పురేందర్ పెబ్బేరు మండల తెలుగుదేశం పార్టీ బిసి సెల్ అధ్యక్షులు గా బి నాగేంద్రం యాదవ్ తెలుగుయువత అధ్యక్షులు గా తిరుమలేష్ మైనార్టీ అధ్యక్షులు గా ఎం ఏ అలీమ్ జానీ తెలుగువిద్యార్థి అధ్యక్షులుగా కే శారీస ఎన్నికయినారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికయినా అధ్యక్షులు రాఘవందర్ గౌడ్ మాట్లాడుతూ మండలం లో అన్ని గ్రామాలు పర్యటించి పార్టీ నీ ప్రతిష్టం చేయడం కోసం కృషి పూర్వకవైభంచేస్తామని అన్నారు సభ్యులు గా తిరుపతయ్య గౌడ్ శాంతయ్య శంకర్ పురేందర్ పెబ్బేరు మండల తెలుగుదేశం పార్టీ బిసి సెల్ అధ్యక్షులుగా బి నాగేంద్రం యాదవ్ తెలుగుయువత అధ్యక్షులు గా తిరుమలేష్, మైనార్టీ అధ్యక్షులు గా ఎం ఏ అలీమ్ జానీ తెలుగు విద్యార్థి అధ్యక్షులుగా కే శారీస ఎన్నికఅయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికయినా అధ్యక్షులు రాఘవందర్ గౌడ్ మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో పర్యటించి పార్టీ నీ ప్రతిష్టం చేయడం కోసం కృషి చేస్తామని పూర్వ వైభవం తేస్తామని అన్నారు.



# డా.బాబు జగ్జీవన్ జయంతి

**టీ మీడియా, ఏప్రిల్ 5 ,పెబ్బేరు:**
మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 119వ జయంతి సందర్భంగా పెబ్బేరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుభాష్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా అయన సేవలు స్మరించుకుంటూ దేశంలో వ్యవసాయ రంగం హరిత విప్లవానికి నాంది పలికారని కార్మిక శాఖ మంత్రిగా నూతన కార్మిక చట్టాలను సవరించే దిశగా కార్మికులకు 8 పని గంటల చట్టం తీసుకువచ్చారని గుర్తు చేశారు.

కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి ఎస్ సి సెల్ నాయకులు గంధం రాజశేఖర్ కౌన్సిలర్లు జమ్మలమ్మ భాగ్యలక్ష్మి శివ శివ సాయి తాటికొండ కృష్ణ ,పర్వీన షకీల్ రంజిత్ కుమార్ ,సురేందర్ గౌడ్ , డి వెంకటేష్ బురమోని రాములు వినయ్ నరసింహ గౌడ్ భాను ప్రకాశ్ రెడ్డి ,రంగం నరసింహ, సిద్ధి అశోక్ రాజు ,ఉత్తమ్ భగవంతు తిరుపతయ్య ,కిరన్ సాయి ,మాలిక్ గడ్డమీది రాములు, తదితరులు పాల్గొన్నారు.

# కులగజ్జి అంటిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

- ఫిర్యాదు చేసిన చర్యలు నిల్
- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్




**టీ మీడియా, ఏప్రిల్ 5 ,వనపర్తి బ్యూరో :**
వనపర్తి కలెక్టర్ కార్యాలయంలో నిత్యం జరుగుతున్న తంతు ప్రభుత్వపరంగా జరిగే ఉత్సవాలకు ఆ నాయకుల కులస్తులను మాత్రమే పిలుస్తున్న అధికారులు కొద్దికాలంగా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు లేవు అని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ అరోపించారు. మానవతావాది, మహనీయులు బాబు జగ్జీవన్ రావ్ 119 వ జయంతి సందర్భంగా కలెక్టర్ ఆఫీస్ లోని ఐసిడిఎస్ హల్ లో జరిగిన ఉత్సవాలకు హాజరై వారికి ఘనంగా నివాళులు అర్పించిన తర్వాత అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్ మాట్లాడుతూ రోజురోజుకు మహనీయులను అవమానిస్తున్న ప్రభుత్వాలు అధికారులు. ప్రభుత్వ పరంగా దేశ, రాష్ట్ర మహనీయుల జయంతులు, వర్ధంతులు నిర్వహిస్తున్న ప్రభుత్వాలు ఆరోజున వారికి నివాళులు అర్పించే సమయంలో వారి కులస్తులను మాత్రమే పిలిచి ఫోటోలు దించి పేపర్లో వేయడం తప్ప నిజమైన నివాళులు అర్పించడం లేదని మహనీయులకు కుల గజ్జి అంటిస్తున్నారని ఎవరి ప్రోద్బలంతో ఈ పనులు చేస్తున్నారో చెప్పాలని, ఉత్సవ కమిటీలను వేస్తూ ప్రజాసంఘాలను, ప్రజలను, మహనీయులను అవమానిస్తున్నారని దానికి కారణమైన అధికారులను ప్రజాప్రతినిధులను శిక్షించాలని అలాగే బాబు జగ్జీవన్ రావు విగ్రహం కోసం ఏర్పాటు చేసిన స్థలం ఎక్కడకు పోయిందని, 2007లో మున్సిపల్ తీర్మానం ప్రకారం అక్కడ విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయలేదని, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్ కలెక్టర్ ఆఫీస్ లో ప్రశ్నించారు. అక్కడే ఉన్న ప్రణాళిక ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ని, ఆర్డీవోని వెంటనే జగ్జీవన్ రావ్ విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం పని చేయాలి

- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా, ఏప్రిల్ 5, వనపర్తి బ్యూరో :**
రైతుల సంక్షేమం కోసం, దేశ రక్షణ కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన గొప్ప నాయకుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్లోని మీటింగ్ హాల్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బాబు జగ్జీవన్ రామ్ జీవితంపై పాడిన గీతాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి రాంజీరావు, మహనీయుల ఉత్సవ కమిటీ నాయకులు గంధం నాగరాజు, చిరంజీవి, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు , కే వెంకటేష్, మాదారి భోజరాజు, గంధం గట్టయ్య, కృష్ణయ్య, కే వెంకట్ గౌడ్, డి వెంకటేష్, విశ్వం బాబు, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్, కౌన్సిలర్లు, ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్, ఇతర దళిత నాయకులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి

- పాల్గొన్న నూతి సత్యనారాయణ గౌడ్



**టి మీడియా , ఏప్రిల్ 5, ఖమ్మం :**
తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ గారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ గారు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ గారి 119 వ జయంతి పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బంధయ్య ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు గార్లతో మరియు శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ గారు మాట్లాడుతూ..ఈ సువిశాల భారతదేశ రాజకీయ చరిత్రను శాసించి అసమాన ప్రతిభ కలిగిన అతికొద్ది మంది వ్యక్తులలో శ్రీ బాబు జగ్జీవన్రామ్ ఒకరు అని అన్నారు. కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కల్వకుంట్ల గోపాల్,జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రామూర్తి నాయక్, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,మద్దినేని రమేష్,ముళ్ళపాటి సీతారాములు, గజ్జి సూర్యనారాయణ, శేఖర్,వేముల మురళి నగర కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, నల్లపు శ్రీనివాస్,పోతగాని రమణ కుమార్ ,పందిరాజు గౌడ్,సరవయ్య, కోటియా నాయక్, కోనేటి నారాయణ గార్లు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.



# బాబూ జగ్‌జీవన్ రామ్ జయంతి వేడుకలు

**టీ మీడియా ఏప్రిల్ 5, టేక్మాల్ ప్రతినిధి:**
భారత మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్‌జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు టేక్మాల్ మండల కేంద్రంలో ఆదివారం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన మేజర్ గ్రామ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ మాట్లాడుతూజగ్‌జీవన్ రామ్ అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి ఆశీలి విద్యాసాగర్, గుమ్మడి దేవేందర్, లక్ష్మయ్య. ఎర్రోళ్ల శేషు, శివ. గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు వివిధ యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అనుచిత వ్యాఖ్యలపై స్టేషన్‌లో పిటిషన్

**టీ మీడియా, ఏప్రిల్ 5 ,ఆదివారం :**
పెబ్బేరుశనివారం జరిగిన గొల్లపల్లి చీరకపల్లి రిజర్వాయర్‌కు సంబంధించిన ప్రెస్ మీట్‌లో బి ఆర్ ఎస్ నాయకుడు దొడ్ల రాములు చిరుకపల్లి గ్రామ నివాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైఅలాగే వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడిమేఘా రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసి దుర్భాషలాడారు ఈ వ్యాఖ్యలు రెండు వర్గాల మధ్య విభేదాలు రేకెత్తించే విధంగా ఉన్నందున అలాగే అలాంటి వ్యాఖ్యలను ప్రోత్సహించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పెబ్బేర్ పోలీస్ స్టేషన్‌లో పిటిషన్ ఇవ్వడం జరిగింది .ఈ పిటిషన్ కార్యక్రమంలో పెబ్బేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ అసెంబ్లీ అధ్యక్షుడు సాయి రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు సుగూరు శివ మణిదీప్ గౌడ్ శివ షకీల్ అరవింద్ అఖిల్ నజీర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

- పాల్గొన్న రెవిన్యూ ఇన్స్పెక్టర్ జానిమియా

**టీ మీడియా, ఏప్రిల్ 5, ముదిగొండ :**
భారత మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ముదిగొండ మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం మరియు మండల పరిషత్ కార్యాలయాల్లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి అధికారులు, సిబ్బంది ఘన నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) జానిమియా పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలు సమర్పించి అంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో జగ్జీవన్ రామ్ చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు.

## పదవ తరగతి పరీక్షల్లో...

# వంద శాతం ఉత్తీర్ణత



### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**టీ మీడియా ,ఏప్రిల్ 5,ఖమ్మం :**విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతిపెద్ద బహుమతి అని, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఆదివారం ఖమ్మం అర్బన్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, పరిసరాలను తిరుగుతూ, మౌళిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి, రికార్డు రిజిష్టర్ల ను పరిశీలించారు. కామన్ మెనూ ప్రకారం ఆదివారం విద్యార్థులకు అందించుటకు వండుతున్న ఆహారాన్ని బగారా రైస్, మటన్ కూరను పరిశీలించారు. పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా ఇంకుడుగుంతను ఏర్పాటు చేయాలని, గ్రౌండ్ స్థలంను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి, మెస్ కమిటీ వివరాలు అడిగి తెలుసుకుని, కమిటీ సమావేశాలు నియమితంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని , మెనూకు అనుగుణంగా నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి గది సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఇప్పటి వరకు వ్రాసిన పరీక్షల వివరాలను అడిగి వారి చదువు, లక్ష్యాలు, ఆశయాల గురించి తెలుసుకుని, చదువును ఇష్టంతో చదివి భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకొని మీ తల్లిదండ్రులకు, మన జిల్లాకు మంచి పేరు తేవాలని, మరో రెండు ఎగ్జామ్స్ ఏలాంటి భయం, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి విద్యార్థులు మంచిగా చదువు పై దృష్టి పెట్టి పరీక్షలకు హాజరు కావాలని, ఉన్న మరో రెండు పరీక్షలకు ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మనం చదువు పై నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని, ఈసారి పరీక్షలు నెల రోజుల పాటు నిర్వహిస్తున్నారని, పరీక్షల మధ్య ఎక్కువ రోజుల సమయం రావడం వలన విద్యార్థులకు మంచి వెసులుబాటు కల్గిందని అన్నారు. విద్యార్థుల కెరీర్‌లో పదవతరగతి, ఇంటర్ ముఖ్యమైన దశలని, ఏకాగ్రతతో సిద్ధమైతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు.మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ, గొప్ప స్థాయికి చేరుకోవాలని, పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని, కొన్ని సందర్భాలలో విఫలం అయిన మళ్లీ మళ్లీ ప్రయత్నిస్తూ అనుకున్న రంగాలలో మంచి స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ అన్నారు.మనం ఎంత సమయం చదువుతున్నాం అనే దానికంటే, ఎంత శ్రద్ధగా చదువుతున్నా మనేది చాలా ముఖ్యమని తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం తీసుకుంటూ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు మంచి నిద్ర ఉండాలని, ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో బయట ఆహారం తీసుకోవద్దని, బయట ఎక్కువ తిరగవద్దని, మంచినీరు తగినంత త్రాగాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి , జిల్లా జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ రూబీ, ఖమ్మం అర్బన్ మండల ఎంఈఓ శైలజ లక్ష్మీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**టీ మీడియా,ఏప్రిల్5,చింతూరు:**

చింతూరు మండలకేంద్రం లోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో బాబు జగజ్జీవన్ రావ్ 118 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. 19 71 లో భారత్ పాకిస్తాన్ కు యుద్ధం జరిగినప్పుడు రక్షణ శాఖ మంత్రిగా పని చేశారని, అలాగే బంగ్లాదేశ్ విముక్తికి కారుకులయ్యారని పేర్కొన్నారు.కార్మిక శాఖ మంత్రి పౌర శాఖ మంత్రి అనేక ఉన్నతమైన పదవులను చేశారని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చదలవాడ కృపాకర్,టీచర్ కోటేశ్వరరావు, హాస్టల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## బాబు జగ్జీవన్ రామ్ జయంతి


**టి మీడియా,ఏప్రిల్ 5, ఎండపల్లి:**

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఎండపల్లి మండల కేంద్రంలో ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి స్థానిక నాయకులు,ప్రజలు పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,కుల వివక్ష లేని సమసమాజ స్థాపన కోసం జగ్జీవన్ రామ్ తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు..కార్యక్రమం లో తాటిపర్తి శైలెందర్ రెడ్డి, కొమ్ము రాంబాబు, కందికట్ల రాజేష్. చెన్న కుమారస్వామి,మంతెన లక్ష్మణ్, బెడ్డల ప్రవీణ్, దేవి రవీందర్, వడ్కాపురం అశోక్,దూడ భూమయ్య,బేంబడి నరేష్,గజ్జెల రాజేష్, మహేష్,అనిల్,శంకర్, గౌరి చిరంజీవి, జితేందర్, కార్తీక్, నారాయణ, సంతోష్, ప్రశాంత్, వెంకటస్వామి, ఎఎల్ఎం శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మానం

**టీ మీడియా, ఏప్రిల్ 5, చిన్నంబావి:**

కొల్లాపూర్ నియోజకవర్గంలోని మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చిన్నంబావి మండలం, పెద్దమారూర్ గ్రామానికి చెందిన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కేతాపాగ జయమ్మ కు ప్రత్యేకంగా శాలువాతో సత్కారం చేశారు, అదేవిధంగా ప్రజాప్రతినిధులను కూడా గౌరవంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ మాట్లాడుతూ మాదిగల ఐక్యతతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామ స్థాయి నాయకులు ప్రజలకు సేవ చేయడంలో ముందుండాలని సూచించారు. ప్రజాప్రతినిధుల సేవలను కొనియాడుతూ వారి కృషి సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, మేధావులు పాల్గొని మాదిగల ఐక్యతను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.



## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేకు సన్మానం

**టీ మీడియా,ఏప్రిల్05,సింగరేణి(కారేపల్లి):**

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను సింగరేణి మండల యాదవ సంఘం నాయకులు సన్మానించారు. ఆదివారం ఖమ్మం వచ్చిన ఆయనను కలిసిన యాదవ సంఘం రాష్ట్ర నాయకులు మేకల మల్లిబాబు, చిలకల వెంకటనర్సయ్య, చిత్తారి సింహాద్రి తో కలిసి గజమాలతో సన్మానించారు. యాదవుల రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యేను కోరారు. ఈకార్యక్రమంలో కారేపల్లి సంత ఆలయ మాజీ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, గిద్దవారిగూడెం ఉపసర్పంచ్ దేగల ధనలక్ష్మిఉపేందర్, నాయకులు బోళ్ల రమేష్, మారబోయిన రాము, ఆవుల సత్యనారాయణ,నన్నెబోయిన ఉపేందర్, కడారి ఉపేందర్, మేకల కుమారస్వామి, మల్లేష్, పల్లంపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పునరుద్ధాన పండుగా

**టి మీడియా, ఏప్రిల్ 5 ,అశ్వరావుపేట:**

దమ్మపేట మండలం మందలపల్లి పంచాయతీ ప్రకాశంనగర్ కాలనీలో బైబిల్ మిషన్ చర్చి నందు ఘనముగా ఈస్టర్ పండుగ జరిగింది దమ్మపేట మండలంలో అన్ని గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు ఈ కార్యక్రమంలో పాస్టర్ సరిహద్దుల సువర్ణ కుమార్ మాట్లాడుతూ 40 రోజులుగా 40 మంది సేవకులతో ఉపవాస ప్రార్థనలు ఘనంగా జరిగాయి . దీనికి మందలపల్లి ప్రకాశం కాలనీ లో ఉన్న బయోమి మిషన్ సంఘ బిడ్డలందరూ ఎంతగానో సహకరించారు వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు..



## నూతన వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు సన్మానం

**టీ మీడియా, ఏప్రిల్ 5, రామకృష్ణాపూర్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏఐటీయూసీ సిపిఐ పార్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కలవేన శంకర్,ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీత రామయ్య,జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ లు ముఖ్య అతిథులుగా హాజరై మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన సిపిఐ పార్టీ నూతన వైస్ చైర్మెన్ మిట్టపల్లి సరిత ను,కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గెలిచిన కౌన్సిలర్స్ కు శుభాకాంక్షలు తెలిపారు.గెలిచిన కౌన్సిలర్స్ ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ కోరారు. మున్సిపల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని,పట్టణ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.సిపిఐ, బిఆర్ఎస్ పార్టీ మెజార్టీ కౌన్సిలర్స్ ని గెలిపించిన ప్రజలకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ఎండీ అక్బర్ అలీ,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య,పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్,మిట్ట పెల్లి పౌల్, కౌన్సిల్ సభ్యులు,సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇన్చార్జులుగా డిసిసి సభ్యులు

**టీ మీడియా, ఏప్రిల్ 5, రామకృష్ణాపూర్:**

డీసీసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు కీలక నిర్ణయం తీసుకోబడింది.జిల్లాలోని డీసీసీ కమిటీ సభ్యులందరినీ జిల్లా పరిధిలోని మండలాలు,సిటీ కార్పొరేషన్,మున్సిపాలిటీలకు ఇన్‌చార్జ్‌లుగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ రెడ్డిమాట్లాడుతూ,నియమించబడిన సభ్యులు తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.



## బాబు జగ్జీవన్ రావు జయంతి

**టీ మీడియా, ఏప్రిల్ 5, అశ్వరావుపేట:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం ముష్టిబండ లో తెలంగాణ సెక్రటరీ కొలికపోగు కాంతారావు మాదిగ, ఆధ్వర్యం లో భారత్ మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రావు జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలో చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ సెక్రటరీ కొలికపోగు కాంతారావు మాదిగ,అశోక్ మాదిగ,ముసలయ్య మాదిగ,పుల్లారావు మాదిగ ,పోలయ్య మాదిగ ,వీరయ్య మాదిగ, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైతు దీక్షలకు హరీష్ రావు సంఘీభావం

- చరిత్రలో నిలిచిపోతాయి

**టీ మీడియా, ఏప్రిల్ 5, వనపర్తి బ్యూరో :**

ఈనెల 9వ తారీఖు మాజీ మంత్రి తన్నీరు.హరీష్ రావు గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేఖ అఖిలపక్ష పోరాటానికి సంఘీభావంగా వస్తున్నారని రైతులు,ప్రజలు పెద్ద ఎత్తున్న తరలి వచ్చి విజయవంతం చేయాలి అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. గోపాల్ పేట, బుద్దారం,రెవెల్లి రైతు దీక్షా శిబిరం, ఏదుల గ్రామాలలో విస్తృతంగా పర్యటించారునిరంజన్ రెడ్డి దీక్షా శిబిరం సందర్శించిన అనంతరం హరీష్ రావు పాల్గొనబోయే సభాస్థలి పరిశీలించి నాయకులకు తగు సూచనలు ఇచ్చారు.



## రాష్ట్ర స్థాయి పోటీలకు పత్తిపాక విద్యార్థి

**టి మీడియా,ఏప్రిల్ 5,ధర్మారం:**పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక గ్రామానికి చెందిన చిన్నారి ఎదుల్ల ప్రజ్వల్ క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు.పత్తిపాక గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న ప్రజ్వల్,తన అసాధారణ క్రీడా నైపుణ్యంతో అందరి దృష్టిని ఆకర్షించాడు.మొత్తం తొమ్మిది రకాల క్రీడా విభాగాల్లో ఈవెంట్స్ లో తన సత్తా చాటి, అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు.ఈ మేరకు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి డివైఎస్ఓ సురేష్ అధికారికంగా వెల్లడించారు.జిల్లా స్థాయిలో విజేతగా నిలిచిన ప్రజ్వల్, ఈ నెల చివర్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పెద్దపల్లి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. తల్లిదండ్రులు,తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.



## గర్వించగల నాయకుడుబాబు జగ్జీవన్ రామ్

**టీ మీడియా, ఏప్రిల్ 5, ఆత్మకూర్:**

హక్కులను రూపొందిచిన రైటర్ అంబేద్కర్ ఐతే, ఆహక్కులు చట్టరూపం దాల్చేలా పోరాడిన ఫైటర్ బాబు జగ్జీవన్ రామ్ రాజకీయ దురందరుడు, పరిపాలన దక్షకుడు, దళిత జనోద్ధరకుడు, భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి సేవలు చిరస్మరణీయం,ఆ మహనీయుడుకి ఘన జయంతి శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రహమతుల్లా, కౌన్సిలర్ దండు శీను, రాజేష్, మాజీ ఎంపీపీ లు శ్రీధర్ గౌడ్, బంగారు శీను, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, లక్ష్మీకాంత్ రెడ్డి మాసన్న జానకి రాములు, జిందే శీను బూరెల్లి రాము, మాజీ కౌన్సిలర్ రామకృష్ణ ఎమ్మార్పీఎస్ నాయకులు బాబు జగ్జీవన్ రామ్ అభిమానులు పాల్గొన్నారు.




## కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానం

**టీ మీడియా, ఏప్రిల్ 5, వనపర్తి బ్యూరో :**

ఫరూక్ హుస్సేన్ ప్రభుత్వ ఉద్యోగిగా ఫిబ్రవరి 28న పదవీ విరమణ పొందడం జరిగింది.(ఆల్‌మేవా)మైనార్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఫంక్షన్ హాల్ లో ఫరూక్ హుస్సేన్ ను సన్మానించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఫరూక్ హుస్సేన్ కు కాంగ్రెస్ లో సముచిత స్థానం ఇచ్చి నాయకునిగా ఎదగటానికి నా వంతు కృషి చేస్తానని చిన్నారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబా, సీనియర్ నాయకులు నందిమల్ల రామ్, ఎంట్ల రవి, గట్టు రాజు ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు



## మొక్కజొన్న కొనుగోళ్లు ప్రారంభం

**టీ మీడియా ,ఏప్రిల్ 5, కొణిజర్ల :**మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. మార్కెట్‌లో ధరలు తగ్గుతున్న తరుణంలో రైతులను ఆదుకునేందుకు మార్క్‌ఫెడ్ ద్వారా మద్దతు ధరతో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఆదివారం మండల కేంద్రంలో అధికారికంగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రారంభించారు. రాందాస్ నాయక్ మాట్లాడుతూ క్వింటాల్ మొక్కజొన్నకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర (2400) రైతులకు లభించనుంది. దీనివల్ల బహిరంగ మార్కెట్‌లో వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేయడం ద్వారా జరిగే నష్టాన్ని నివారించవచ్చు.ప్రధానంగా మొక్కజొన్న పండే రైతులు ఖమ్మం జిల్లాల్లోని వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో ప్రత్యేక కేంద్రాలను మార్క్‌ఫెడ్ ఏర్పాటు చేసింది.కొనుగోలు చేసిన పంటకు సంబంధించిన డబ్బులను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేసేలా ఏర్పాట్లు చేశారు.రైతులు ఎండబెట్టిన, నాణ్యమైన మొక్కజొన్నను కేంద్రాలకు తీసుకురావాలని అధికారులు సూచిస్తున్నారు.మార్కెట్‌లో ప్రైవేట్ వ్యాపారులు సిండికేట్‌గా మారి తక్కువ ధరకు అడుగుతున్న సమయంలో, ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ప్రారంభించడం పట్ల అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల వేలాది మంది రైతులకు ఆర్థిక ప్రయోజనం కలగనుంది ప్రభుత్వం భావిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బాలాజీ, తహసిల్దార్ అరుణ, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అర్ధరహిత ఆరోపణలు మానుకోవాలి

- అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్

**టీ మీడియా, ఏప్రిల్ 5, వనపర్తి బ్యూరో :** ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రజల పక్షాన దీక్షలు చేయొచ్చు సమస్యల సాధన కోసం పోరాడవచ్చు కానీ, ప్రజా సమస్యలు చూపుతూ ఎమ్మెల్యే పై వ్యక్తిగతంగా దూషణలతో అర్ధరహిత ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు కోళ్ల వెంకటేష్, గంధం శరవందలు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులను, జిల్లా కలెక్టర్లుకు అర్జీ ద్వారా విన్నవించడం రాజ్యాంగబద్ధంగా అడగడం బాగుంటుందన్నారు. జైలు గోడలు ముద్దాడితే మాకేంటి... చీర్కపల్లి- గొల్లపల్లి రిజర్వాయర్ను ముద్దాడితే మాకేంటి అని ఎద్దేవా చేశారు. వ్యక్తిగత దూషణ మానుకొని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని స్వాగతిస్తూ నడుచుకోవాలని హితువు పలికారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, కౌన్సిలర్ పీతంబర్ నాయక్, జానకి రాములు, ఇర్షాద్ అహ్మద్ , పలువురు పాల్గొన్నారు.

